దొరక్కపోతే అప్పుడు నీ ఒంటిమీద గొలుసుతో మనం ఎన్నాళ్ళు తింటాం? ఎన్ని సినిమాలు చూస్తాం? ఎంత సరదాగా వుండగలమో నువ్వేమైనా ఆలోచించావా?'

'నన్ను పెళ్ళి చేసుకున్నవాడు నన్ను పోషించగలడనే అనుకున్నాను. చీరలు కొనివ్వగలడనే అనుకున్నాను. ఎదరాయి ఉర్పుగలడనే అనుకున్నాను. స్వర్గం చూపిస్తాడనే అనుకున్నాను. అప్పటినుంచి అటువంటి వికాల వెషం మీద గల అన్ని ఊహా ప్రపంచాన్నే మరచి హాయిగా నిదురిస్తూనే ఉన్నాను మధూ! కాని..'

'కాని...'

'మోసపోతా ననుకోలేదు. నాశనమై పోయాను. సర్వనాశనమై పోయాను మధూ!' ఆతర్వాత ఆ అమ్మాయి వెక్కివెక్కి ఏడుస్తున్న వెక్కిళ్ళ నిశ్వాసాలు వినిపించాయి.

'ఇందిరా! ఎందుకింత ఆవేశపడుతావ్?'

'ఛీ! నువ్వూ వచ్చావా? నీకా హృదయముందా? నువ్వు దగా కోరువి. దుర్మార్గుడివి. పైపై మెరుగులు చూపి నన్ను నాశనం చేశావు వెళ్ళు మధూ... నన్ను మళ్ళీ ఈ జీవితంలో ఏముఖం చూపకు.'

'ఇందిరా'

'హు...ఇందిరా... యింకా ఏ ముఖం పెట్టుకుని పిలుస్తావ్? ఛీ...వెళ్ళు... ముందిక్కడ్నుంచి వెళ్ళిపో' వస్తూన్న ఏడుపు ఆపుకుందుకు గట్టిప్రయత్నం చేస్తున్నట్టనిపిస్తోంది తలుపుగడి తీసినట్టుగాని, మధు అనబడే ఆ యువకుడు వెళ్ళినట్టుగాని అలికిడి వినలేదు.

ఆ తర్వాత నిశ్శబ్దం ఎంతసేపటికీ మరోమాట పలుకూ వినిపించలేదు

నిద్రపట్టాక పట్టక ఎప్పుడు పట్టిందో ఏమో, కళ్ళు తెరిచేప్పటికి వర్షం బాగా తగ్గిపోయి కిటికీలోంచి సూర్యభగవానుడు తొంగి చూస్తున్నాడు. కాలకృత్యాలు తీర్చుకుని నాకు పనివున్న పెద్దమనిషి కోసం బయల్దేరుదామను కుంటున్నాను. మళ్ళీ పక్కగదిలోంచి మాటలు వినిపించాయి. రాత్రి జరిగినదంతా జ్ఞాపక మొచ్చింది.

'ఇంకెన్నాళ్ళో అడెవడో వుండాకోరు విడవ. చాల పొయ్యిందు నువ్వేమీ దిగులు పడవాక. ఎండా రీరేం గావాలో చెప్పు. మీ అమ్మకి వాయిన కాడికిపోతావా చెప్పు

# బ్రతుకు కథ

రైలెక్కిస్తా. దారి ఖర్చులికి డబ్బులిస్తా. లేదా వాళ్ళ అడ్రసియ్యి అంతిగొట్టి పిలిపిస్తా' చెప్పుకుపోతున్నాడు పంచాయితీబోర్డు ప్రెసిడెంటు.

'పెలూపెట్టా వామెళ్ళో గొలుసుకూడా పట్టుకెళ్ళాడండీ! చేతిలో పైసాలేకుండా పెట్టుబట్టలతో వచ్చి హొటలుగదిలో విడిచి పారిపోయాడు.' వెక్కిళ్ళమధ్య చెబుతుందా అమ్మాయి.

'ఇదుగో — యేడవకుబుల్లి. చూడు ఆ టిఫిను తిని, కాఫీతాగు. పోరోగా బజారు వెళ్ళి బట్టలు పట్టుకొస్తా. పుష్కం బయు పడేవాడు...తిను బుల్లి.'

ఆమె టిఫిను తినడం మొదలెట్టిందేమో —

'ఆ లచ్చ మామంచి బుల్లివి, ఇదో యిప్పుడేవస్తా' అంటూ వెళ్ళాడు ప్రెసిడెంటు.

వాడు జగన్నాథంగానీ, మధుగానీ, ఎంత పనిచేశాడు? అయినింటి ఆడపిల్లను తీసుకొచ్చి కాకులకూ గద్దలకూ వదిలివెళ్ళాడు రాస్కెల్!

మళ్ళీ మగగొంతు వినిపించింది.

'అయాం సారీ మాడమ్. మీకు కలిగిన కష్టానికి నా సానుభూతి.'— ఇది మెడికల్ రిప్రజెంటేటివ్ గొంతు.

'నేను బుర్రీగా కున్నని కూర్చుంటే మీకేం అభ్యంతరం లేదనుకుంటాను'

'లేదు కూర్చోండి'

'అయినా అతనలా వెళ్ళిపోవడమేమిటి? ప్రేమించు కున్నారు— దట్స్ రైట్ ఇలా అర్థాంతరంగా మిమ్మల్ని వదిలివెళ్ళిన వాణ్ని పేనైతే కాఫీలో సైనైడ్ కలిపి తాగించేవాణ్ని. అసలు మిమ్మల్ని చూస్తూ కూర్చుంటే చాలదుటండీ, మర్చి విటమిన్ టానిక్కు పుచ్చుకున్నట్టుంది'

ఆ అమ్మాయి నవ్వుగా ఏదో న్నట్టుంది.

'చూడండి. మీ పేరేమిటోగాని రాత్రి అతను 'ఇందూ' అంటూంటే విన్నాను. మిమ్మల్ని నేనూ అలాగే పిలుస్తాను. అభ్యంతరమా?'

'పిలవండి.'

'చూడండి. ఏడ్చి ఏడ్చి మీ కళ్ళలా వాచివున్నాయో! మీరు చాలా వీక్‌గా వున్నట్టున్నారు. వుండండి. నా దగ్గర మంచి టాబ్లెట్సు, టానిక్సు శాంపిల్సున్నాయి తెచ్చిస్తాను.' అని లేచివెళ్ళి క్షణంలో తిరిగొచ్చి 'ఇవి టాబ్లెట్సు పుదయం ఒకటి, సాయంత్రం ఒకటి వేసుకోండి. ఈ టానిక్కు భోజనానికి ఓ అర్ధగంట ముందు టమ్మానుతో త్రాగండి. మీరు వారం రోజుల్లో పొల్చుకోలేనంతగా మారుతారు.'

'అతగాడు వెళ్ళేవాడు పర్సు తీసుకెళ్ళాడా? మెళ్ళో గొలుసు తీసుకెళ్ళాడు. చేతిలో పైసా లేకుండా చేసి వెళ్ళాడు.'

'ఒట్టి బ్రూటలా వున్నాడు. మీరేం భయపడకండి. ఇదిగో యీ డబ్బు వుంచండి. మీరు ముందు లేచి స్నానం కడుక్కోండి ఆ—మిరివాడు మీ దగ్గర టాయిలెట్ సామాన్లు ఏమీ లేనట్లుంది. ఇప్పుడే పట్టుకొస్తా. సాయంత్రం టౌనుహాల్లో మంచి డ్రామా ప్రోగ్రాముంది రెండు టిక్కెట్లు బుక్‌చేస్తాను మీరు చక్కగా రిలాక్సవుతారు వుంటుంది.' అంటూ రిప్రజెంటేటివ్ వెళ్ళాడు.

అతను వెళ్ళిన అయిదు నిముషాల్లో ప్రెసిడెంటు వచ్చాడు

'బుల్లి — యీ చీర నీ ఒంటికి బాగా నప్పుద్దని తెచ్చినా. దీని ఇరవై రూపాయలు. తీసుకో ఇదుగో, సాయంత్రం అరింటికొస్తా యీ చీర కట్టుకుని రడీగా వుండు. సినిమాకెళ్దాం...సరేనా' అప్పుడు గద్గద స్వరంలో.

ఆ అమ్మాయి ఏమన్నదో నాకు వినిపించలేదు.

'ఈ యాభై రూపాయలూ నీకాడుంచుకో బుల్లి. మళ్ళీ అరింటికొస్తా—ఏం?' అని వెళ్ళాడు.

అప్పటికే వేళ వచ్చి అయిదురోజులయింది. నాకు పనివున్న పెద్దమనిషి వచ్చాడో లేదో తెలుసుకు రావాలి. గదికి తాళం వేసి బయల్దేరాను. అయన రాలేదు. కోపంతో, విసుగుతో వీధులంబడి చాలా మట్టా తిరిగాను.

ఎక్కడ తిరిగినా, ఏం చేసినా ఆ పదహారో నంబరు గదిలో వాళ్ళు మరపుకు రావడం లేదు, ఇటా ప్రెసిడెంటూ, ఆ

